News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :77 | ఖమ్మం | ఆదివారం, మే 4, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

టైంపాస్ మీటింగ్‌లు వద్దు..

## అధ్యక్షుడిని త్వరగా ఎన్నుకోండి

అధిష్ఠానానికి రాజాసింగ్ విజ్ఞప్తి



- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని వెంటనే నియమించాలని రాజాసింగ్ విజ్ఞప్తి
- పార్టీ సమావేశాలను 'టైం పాస్'గా అభివర్ణన, విసుగు వ్యక్తం
- జాతీయ అధ్యక్షుడి ఎన్నిక తర్వాతే రాష్ట్ర చీఫ్ నియామకంపై స్పష్టత
- జాతీయ అధ్యక్షుడి ఎంపికపై అధిష్ఠానంలో ఇంకా కొనసాగుతున్న మంతనాలు
- ఆర్ఎస్ఎస్‌తోనూ సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం

తెలంగాణ బీజేపీలో నాయకత్వ మార్పు అంశం మరోమారి చర్చనీయాంశమైంది. పార్టీ సీనియర్ నేత, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన తాజా వ్యాఖ్యలు దీనికి కారణమయ్యాయి. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడి నియామకాన్ని వేగవంతం చేయాలని ఆయన బీజేపీ అధిష్ఠానానికి కీలక విజ్ఞప్తి చేశారు. మీడియాతో మాట్లాడిన రాజాసింగ్, పార్టీలో ప్రస్తుతం జరుగుతున్న సమావేశాల తీరుపై తన అసంతృప్తిని బహిరంగంగా వెలిబుచ్చారు. ఈ సమావేశాలను ఆయన 'టైం పాస్ మీటింగ్స్'గా అభివర్ణించారు. ఇలాంటి సమావేశాలతో తాను అలసిపోయానని,

వివరాలు 2లో..



# 13 జిల్లాల్లో తీవ్ర వడగాలులు

- జూన్ వరకు ముప్పే!
- ప్రకృతి విపత్తుల నిర్వహణ అధికారుల అంచనా
- ఈ జిల్లాల్లో గత 11 ఏళ్లలో సగటున 21-40 రోజులు వడగాలులు

**తీవ్రత ఉండే జిల్లాలివే..**
ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్, ములుగు, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్,

రాష్ట్రానికి వడగాలుల ముప్పు పొంచి ఉంది. ప్రధానంగా 13 జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు నమోదయ్యే అవకాశాలున్నాయని ప్రకృతి విపత్తుల నిర్వహణ విభాగం అధికారులు అంచనా వేస్తున్నారు. గత పదకొండేళ్ల కాలంలో ఈ జిల్లాల్లో సగటున 21 నుంచి 40 రోజులు వడగాలులు నమోదయ్యాయి. వడగాలుల వల్ల చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, రోగుల పరిస్థితి మరింత క్షీణిస్తుందని.. ఇంటి వెలుపల పనిచేసేవారిపై అధిక ప్రభావం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇప్పటికే అక్కడక్కడ వడగాలులు వీస్తున్నాయి. ఈ నెలతోపాటు జూన్‌లోనూ పరిస్థితి కఠినంగా ఉండనుందని ప్రకృతి విపత్తుల నిర్వహణ విభాగం అంచనా వేస్తోంది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్-2025లో పేర్కొంది.

వివరాలు 2లో..

ప్రకృతికి రక్షకులు గిరిజనులే

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



గిరిజనులు ప్రకృతికి అసలైన రక్షకులని, వారి జీవితాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. ఆకులతో ప్లేట్లు, కప్పులను తయారుచేసే యంత్రాలను గిరిజన గ్రామాలకు తీసుకువెళ్లే వాహనాల్ని శనివారం

వివరాలు 2లో..

## మరో రూ.300 కోట్ల పెట్టుబడులు

- ముందుకొచ్చిన సిరా నెట్‌వర్క్, ఎల్‌సీజీసీ రెజల్యూట్ సంస్థలు
- మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశం

వివరాలు 2లో..





## సీఎం రేవంత్ 42సార్లు ఢిల్లీ వెళ్లి చేసిందేంటి?

- 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు విమర్శలు
- కేంద్రం ఉపాధి పనిదినాల్లో రాష్ట్ర కోటాను సగానికిపైగా తగ్గించిందని ఆగ్రహం
- ముఖ్యమంత్రి 42 సార్లు ఢిల్లీకి వెళ్లిన ప్రయోజనం లేదని మండిపాటు
- విషయం తెలిసినా రాష్ట్రంలోని కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు మౌనంగా ఉన్నారంటూ ఫైర్

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసా రి తీవ్ర విమర్శలు చేశారు. కేంద్రం ఉపాధి పనిదినాల్లో రాష్ట్ర కోటాను సగానికిపైగా తగ్గించిందని, ముఖ్యమంత్రి 42 సార్లు ఢిల్లీకి వెళ్లి చేసిందేంటి అని హరీశ్‌రావు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా విమర్శించారు. "2024-25లో తెలంగాణకు MGNREGS పనిదినాలను 12.22 కోట్ల నుంచి 6.5 కోట్లకు కేంద్ర ప్రభు త్వం సగానికి తగ్గించింది. ముఖ్యమంత్రి ఢిల్లీకి 42 సార్లు వెళ్లినా ఉపాధి హామీ పనిదినాలు సగానికి తగ్గాయి. విషయం తెలిసినా రాష్ట్రంలోని 8 మంది కాంగ్రెస్ ఎంపీలతో పాటు 8 మంది బీజేపీ ఎంపీలు మౌనంగా ఉన్నారు. ఉపాధి హామీ కూలీల వేతనాలు 4 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం, కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి వైఖరిని ప్రదర్శిస్తున్న తీరు స్పష్టంగా కనిపిస్తోంది. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపాధి పనిదినాలను పెంచాలని, బకాయిలను చెల్లించాలని మేము డిమాండ్ చేస్తున్నాం" అని హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

వివరాలు 2లో..

## తెలంగాణలో 33 జిల్లాలకు గాను 32 జిల్లాల మీదుగా జాతీయ రహదారులు వెళుతున్నాయి



- గత పదేళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల పొడవు రెట్టింపు
- 2,500 కి.మీ నుంచి 5,200 కి.మీకి పెరిగిన జాతీయ రహదారులు
- రహదారుల అనుసంధానానికి మోదీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
- హైదరాబాద్-శ్రీశైలం, విజయవాడ మార్గాల విస్తరణకు ప్రణాళికలు

వివరాలు 2లో..

ప్రతి ఇంటా వ్యాపారవేత్తలను తయారు

## చేయాలనేది సీఎం ఆలోచన

అమరావతి దేవతల రాజధాని అంటూ ప్రధాని మోదీ ప్రశంసించారని ఏపీ మంత్రి పార్థసారథి తెలిపారు. రాష్ట్రం నంబర్ 1గా ఎదుగుతుందనే నమ్మకాన్ని ప్రధాని కలిగించారన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

వివరాలు 2లో..



నల్గొండ ఆ రెండు రకాల తీవ్రవాదాలకు

## అడ్డాగా మారింది

రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు



- జిల్లా వామపక్ష, ఐఎస్ఐ తీవ్రవాదాలకు నిలయంగా మారిందని ఆరోపణ
- మదర్సాలను కూడా పాఠశాలల తరహాలో తనిఖీ చేయాలని డిమాండ్
- రాష్ట్రంలో ఆలయాలపై ఘటనల వెనుక కుట్ర ఉందని అనుమానం వ్యక్తం

నల్గొండ జిల్లా రెండు రకాల తీవ్రవాదాలకు అ డ్డాగా మారిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సంచలన ఆరోపణలు చేశారు. నల్గొండలోని బీజ ేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
నల్గొండ

వివరాలు 2లో..

## రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి



కూటమి పాలనలో రైతుల నుంచి పంటలను ప్రభుత్వమే నేరుగా కొనుగో లు చేసి.. 24 గంటల్లో చెల్లింపులు చేస్తోందని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పండించిన పంటకు మార్కెట్‌లో ధర తక్కువ ఉన్నా.. ఎక్కువకు కొనుగోలు చేస్తున్నా మన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మినుములకు మార్కెట్ ధర రూ.6,300 ఉండగా..

వివరాలు 2లో..

## రైతుల పట్ల జగన్ కు ఎప్పుడూ చిత్తశుద్ధి లేదు



- గత వైసీపీ ప్రభుత్వంపై మంత్రి నాదెండ్ల విమర్శలు
- వైసీపీ సర్కారు పెట్టిన బకాయిలు తాము చెల్లించామని వెల్లడి
- ధాన్యం కొనుగోలు తర్వాత 24 గంటల్లోనే రైతులకు చెల్లింపులు చేస్తున్నామని స్పష్టీకరణ

ఆంధ్రప్రదేశ్ రైతుల పట్ల జగన్ కు ఎప్పుడూ చిత్తశుద్ధి లేదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన బకాయిలను తమ ఎన్డీయే ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుని చెల్లించిందని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. రైతుల సంక్షేమానికి, వారికి సకాలంలో చెల్లింపులు జరపడానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన సుమారు రూ.1,674 కోట్ల బకాయిలను

వివరాలు 2లో..

# 13 జిల్లాల్లో తీవ్ర వడగాలులు

- మొదటి పేజి తరువాయి

నల్గొండ జిల్లాలో వడగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని గుర్తించారు. గడిచిన 11 ఏళ్లలో మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో సగటున 10 కంటే ఎక్కువ రోజులు వడగాలులు వీచాయి. మిగిలిన జిల్లాల్లో సగటున 5 నుంచి 9 రోజుల మధ్య నమోదయ్యాయి.

రాష్ట్రంలో 2015లో అత్యధికంగా 358 రోజులు వడగాలులు నమోదు కాగా... 541 మరణాలు సంభవించాయి. 2016లో 488 రోజులకు 324 మరణాలు, 2017లో 89 రోజులకు 108, 2019లో 161 రోజులకు 64 మరణాలు చోటుచేసుకున్నాయి. 2013లో 516 మంది ప్రాణాలు విడిచారు. గతేడాది పది మంది మరణించారు.

**ఏడబ్ల్యూఎస్ ద్వారా ఉష్ణోగ్రతల అంచనా**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సంస్థ (టీజీడీపీఎస్) పరిధిలో ఉన్న 1,089 ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ల (ఏడబ్ల్యూఎస్) ద్వారా గంటగంటకూ ఉష్ణోగ్రతలను అంచనా వేస్తున్నారు. ప్రతి 10 చదరపు కిలోమీటర్లకు ఒక కేంద్రం ఉండగా.. హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో 2 చదరపు కిలోమీటర్లకు ఒకటి అందుబాటులో ఉంది. ఉష్ణోగ్రత, గాలిలో తేమ, వర్షపాతం వివరాలను వెంటవెంటనే నమోదు చేయడంతోపాటు ఎప్పటికప్పుడు కంట్రోల్ సెంటర్‌కు ఈ కేంద్రాలు చేరవేస్తున్నాయి. దీన్ని ఆధారంగా ప్రతి గంటకూ వాట్సప్, ఈ-మెయిల్, సంక్షిప్త సందేశాలతో అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. మూడు రోజుల ముందస్తు సమాచారాన్నీ అందజేస్తున్నారు. ప్రధాన కూడళ్లు, జనసమ్మర్ద ప్రాంతాలు, కలెక్టరేట్లలో ప్రత్యేక ఎల్‌ఈడీ తెరలు ఏర్పాటు చేసి.. హెచ్చరికల సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నారు.

**ఏం చేయాలంటే..**

వడదెబ్బ నివారణకు జాగ్రత్తలు పాటించాలని ప్రకృతి విపత్తుల నిర్వహణ విభాగం సూచిస్తోంది. మరోవైపు, ప్రజల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం కూడా భాగస్వామ్యం కావాలని నిర్ణయించింది. దీనికోసమే హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్-2025ను సిద్ధం చేసింది.

ప్రజలు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల మధ్య వీలైనంత వరకు ఎండ నుంచి దూరంగా ఉండాలి.

చాలినంత నీళ్లు లేదా ద్రావణాలు (జ్యూస్‌లు) తీసుకోవాలి.

శరీర ఉష్ణోగ్రత ఒక్కసారిగా 104 డిగ్రీల ఫారెన్‌హీట్ (40 డిగ్రీల సెల్సియస్)కు చేరితే వడదెబ్బ సోకినట్లు గుర్తించి వెంటనే ఆసుపత్రికి తరలించాలి.

కార్మికులైతే మధ్యాహ్నం గంట లేదా రెండు గంటలు నీడపట్టున విశ్రాంతి తీసుకోవాలి.

పరిశ్రమలు, సంస్థల్లో పనిచేసే కార్మికులకు రొటేషన్ పద్ధతి అమలు చేయాలి.

అర్బన్ ప్రాంతాల్లో కూల్‌వార్డులు ఏర్పాటుచేసి వడదెబ్బ బాధితులకు చికిత్స అందించేందుకు చర్యలుతీసుకోవాలి.

ఇప్పటికే ఆసుపత్రుల్లో అవసరమైన ఓఆర్ఎస్, సెలైన్‌లు సిద్ధంగా ఉంచారు.

వడదెబ్బ మృతులకు ఇచ్చే పరిహారాన్ని ప్రభుత్వం రూ.50 వేల నుంచి రూ.4 లక్షలకు పెంచింది. మండల స్థాయిలో రెవెన్యూ, పోలీసు, వైద్యశాఖల అధికారులతో కూడిన త్రిసభ్య కమిటీ వడదెబ్బ మరణాలను నిర్ధారిస్తుంది.

# నల్గొండ ఆ రెండు రకాల తీవ్రవాదాలకు అడ్డాగా మారింది

- మొదటి పేజి తరువాయి

అత్యంత సున్నితమైన జిల్లా అని, ఇక్కడ వామపక్ష తీవ్రవాదంతో పాటు ఐఎస్ఐ సంబంధిత కార్యకలాపాలు కూడా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. ఈ రెండు రకాల తీవ్రవాద శక్తులు బీజేపీ ఎదుగుదలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని, అయినప్పటికీ తమ పార్టీ కార్యకర్తలు ప్రాణాలకు తెగించి పార్టీ కోసం పనిచేస్తున్నారని అన్నారు. ఇటీవల పహల్గామ్‌లో మతం పేరుతో హిందువులపై జరిగిన దాడిని ప్రస్తావిస్తూ, దేశంలో పరిస్థితులు ఎటువైపు వెళుతున్నాయో సమాజం ఆలోచించాలని అన్నారు. వివిధ పేర్లతో జిహాద్ జరుగుతోందని, మదర్సాల ద్వారా కూడా ఇలాంటి కార్యకలాపాలు సాగుతున్నాయని ఆయన ఆరోపించారు.

పాఠశాలలు, కళాశాలలను తనిఖీ చేస్తున్నట్లే జిల్లా కలెక్టర్, ఎస్పీలు మదర్సాలను కూడా తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. మదర్సాలలో ఎవరు నివసిస్తున్నారు, వారికి ఎలాంటి బోధనలు అందుతున్నాయనే విషయాలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్రంలో కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, మదర్సాల వ్యవహారంపై కూడా దృష్టి సారించాలని సూచించారు.

నల్గొండ వంటి ప్రాంతాల్లో ఐఎస్ఐ ఉగ్రవాదులు నేరాలకు పాల్పడుతుంటే, జిల్లా అధికారులు మదర్సాలు, రోహింగ్యాలు, బంగ్లాదేశీయుల లెక్కల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అధికారం మారినప్పుడల్లా ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయి వాస్తవాలను విస్మరించి పాలకులకు అనుకూలంగా పనిచేయడంలో విఫలమవుతోందని ఆరోపించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడి, సదాశివపేట, కొమురవెల్లిలలో ఇటీవల ఆలయాల్లో జరిగిన ఘటనలను రఘునందన్ రావు ప్రస్తావించారు. కొమురవెల్లి ఘటనలో మానసిక స్థితి సరిగా లేని వ్యక్తి విగ్రహంపై మూత్ర విసర్జన చేశారని, జిన్నారం ఘటనలో కోతులు విగ్రహాన్ని పడేశాయని పోలీసులు చెప్పడాన్ని ఆయన తప్పుబట్టారు. మానసిక స్థితి సరిగా లేని వ్యక్తులు కేవలం ఆలయాలనే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారని, మసీదులు, చర్చిలలో ఇలాంటి సంఘటనలు ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. కోతులు పడగొట్టేంత తేలికగా విగ్రహాలు ఉంటాయా అని ఆయన సందేహం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో 33 జిల్లాలకు గాను 32 జిల్లాల మీదుగా జాతీయ రహదారులు వెళుతున్నాయి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణం వేగవంతం చేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రహదారుల అభివృద్ధికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గత దశాబ్ద కాలంలో తెలంగాణలో జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2014 నాటికి తెలంగాణలో కేవలం 2,500 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉండగా, ప్రస్తుతం వాటి పొడవు 5,200 కిలోమీటర్లకు చేరుకుందని వెల్లడించారు. రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలకు గాను, 32 జిల్లాల మీదుగా ఇప్పుడు జాతీయ రహదారులు వెళుతున్నాయని తెలిపారు. రహదారుల అభివృద్ధి జరిగితేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని, అనుసంధానం అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి హయాంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్వర్ణ చతుర్భుజి' పథకాన్ని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. అయితే, 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్ల నిర్మాణంపై లక్షల కోట్ల రూపాయల ఖర్చు ఎందుకంటూ విమర్శించి, ఆ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లలేదని ఆరోపించారు. ప్రస్తుత మోదీ ప్రభుత్వం రహదారుల అనుసంధానం

కోసం అధిక నిధులు కేటాయిస్తోందని, పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రోడ్డు మార్గాలను నిర్మిస్తున్నామని అన్నారు.తెలంగాణలో రింగ్ రోడ్ల అభివృద్ధి పనులు కూడా జరుగుతున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్-శ్రీశైలం మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని, అలాగే హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారి నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన వివరించారు.

# రైతుల పట్ల జగన్ కు ఎప్పుడూ చిత్తశుద్ధి లేదు

- మొదటి పేజి తరువాయి

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రైతులకు ఆర్థికంగా అండగా నిలవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 5.65 లక్షల మంది రైతుల నుంచి 35.94 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని వివరించారు. ఇందుకు గాను రూ.8,277.59 కోట్లను కేవలం 24 గంటల వ్యవధిలోనే నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన వెల్లడించారు.

అదేవిధంగా, ప్రస్తుత రబీ సీజన్‌లో కూడా ధాన్యం సేకరణ వేగంగా జరుగుతోందని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1,16,627 మంది రైతుల నుంచి 12.38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, దీనికి సంబంధించిన రూ. 2,722.81 కోట్లను కూడా 24 గంటల్లోనే రైతుల ఖాతాలకు బదిలీ చేశామని ఆయన వివరించారు. రైతుల కష్టానికి తక్షణమే ప్రతిఫలం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ సత్వర చెల్లింపుల విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రైతులకు అన్ని విధాలా మద్దతుగా నిలవడం, వారి ఉన్నతికి కృషి చేయడమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ప్రధాన అజెండా అని నాదెండ్ల మనోహర్ పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వ వైఫల్యాలను సరిదిద్దుతూ, అన్నదాతలకు అండగా నిలుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ మేరకు పలు గ్రాఫ్ లను కూడా మంత్రి నాదెండ్ల సోషల్ మీడియాలో పంచుకున్నారు.

# దిల్ రాజు 'లార్వెన్ ఏఐ' స్టూడియోను ప్రారంభించిన తెలంగాణ మంత్రి

**హైదరాబాద్‌లో 'లార్వెన్ ఏఐ' స్టూడియో ఏర్పాటు**
**ప్రముఖ నిర్మాత దిల్ రాజు చొరవ**
**మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభం**
**సినిమా నిర్మాణంలో ఏఐ వినియోగమే ప్రధాన లక్ష్యం**
**పలువురు టాలీవుడ్ ప్రముఖులు హాజరు**

తెలుగు చిత్ర పరిశ్రమలో సాంకేతిక వినియోగంలో మరో ముందడుగు పడింది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేసిన 'లార్వెన్ ఏఐ' స్టూడియోను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు శనివారం నాడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టూడియో లోగోను మరో ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తెలుగు సినిమా రంగానికి చెందిన పలువురు దిగ్గజ దర్శకులు, ప్రముఖులు హాజరై దిల్ రాజుకు అభినందనలు తెలిపారు.

**టెక్నాలజీతో హైదరాబాద్‌కు మరింత పేరు: మంత్రి శ్రీధర్ బాబు**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దిల్ రాజుతో తనకు ఎప్పటినుంచో మంచి పరిచయం ఉందని గుర్తు చేసుకున్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సినిమా నిర్మాణానికి జోడించాలనే బలమైన సంకల్పంతో దిల్ రాజు ఈ స్టూడియోను నెలకొల్పారని ప్రశంసించారు. "ఇక్కడ ప్రదర్శించిన కొన్ని వీడియోలతోనే లార్వెన్ ఏఐ స్టూడియో సామర్థ్యం ఏమిటో అర్థమవుతోంది. టెక్నాలజీ విషయంలో మనం ప్రపంచవ్యాప్తంగా లీడర్స్‌గా నిరూపించుకున్నాం. ఈ లార్వెన్ స్టూడియో మన తెలంగాణకు, హైదరాబాద్ నగరానికి మరింత పేరు ప్రఖ్యాతులు తెస్తుందని ఆశిస్తున్నాను" అని అన్నారు.

కథను చెప్పడం దగ్గర నుంచి సినిమా పంపిణీ వరకు అన్ని దశల్లోనూ 'ఏఐ' సాంకేతికతను వినియోగించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. హాలీవుడ్‌తో పాటు తెలుగులో 'కల్కి' వంటి చిత్రాల బృందాలు ఇప్పటికే ఏఐను ఉపయోగించినట్లు గుర్తు చేశారు. చిత్ర పరిశ్రమలో ఏఐ విప్లవాత్మక మార్పులు తీసుకురానుందని, మార్పును స్వాగతించి ముందుకెళ్లేవారే నాయకులు అవుతారని మంత్రి అభిప్రాయపడ్డారు. దిల్ రాజు, ఆయన బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

**సమయం, డబ్బు ఆదా అవుతుంది: నిర్మాత దిల్ రాజు**

నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, సుమారు రెండేళ్ల క్రితమే 'ఏఐ' స్టూడియో ప్రారంభించాలనే ఆలోచన వచ్చిందని తెలిపారు. ఈ క్రమంలో 'క్వాంటమ్ ఏఐ' సంస్థను సంప్రదించి, సినిమా రంగంలో 'ఏఐ' వినియోగంపై విస్తృతంగా చర్చించినట్లు వివరించారు.

"ప్రీ ప్రొడక్షన్, పోస్ట్ ప్రొడక్షన్, ప్రమోషన్స్ వంటి సినిమా నిర్మాణంలోని అన్ని విభాగాల్లోనూ ఇకపై 'ఏఐ' భాగం కానుంది. స్క్రిప్ట్ సిద్ధమైన తర్వాత ఏఐ సహాయంతో సౌండ్ ఎఫెక్ట్స్, విజువల్స్‌తో పూర్తి సినిమాను ముందుగానే చూసుకునే అవకాశం ఉంటుంది. ఇదే మా ప్రధాన లక్ష్యం" అని దిల్ రాజు పేర్కొన్నారు. భవిష్యత్తులో 'ఏఐ' మరిన్ని మార్పులు తీసుకువస్తుందని, దీనివల్ల సినిమాల సక్సెస్ రేటు పెరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'ఏఐ' వాడకం ద్వారా దర్శకులు, రచయితలకు సమయం, నిర్మాతలకు డబ్బు ఆదా అవుతుందని, తద్వారా మరిన్ని మంచి చిత్రాలు నిర్మించే వీలు కలుగుతుందని ఆయన అన్నారు. 'ఏఐ' ఒక 'ఎమోషన్స్ లేని అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)' అవుతుందని చమత్కరించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో దర్శకులు కె. రాఘవేంద్రరావు, సుకుమార్, వ్యక్తం చేశారు.

## ప్రకృతికి రక్షకులు గిరిజనులే
# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

- మొదటి పేజి తరువాయి

రాజ్‌భవన్‌లో గవర్నర్ జెండా ఊపి ప్రారంభించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వులో గైడ్లుగా పనిచేస్తున్న చెంచులకు సర్టిఫికెట్ కోర్సు ఉంటే మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని నాగర్‌కర్నూల్ అటవీ అధికారి రోహిత్ కొంతకాలం క్రితం గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. గవర్నర్ చొరవతో అక్కడి 32 మంది చెంచు యువతీ యువకులు బెంగళూరులోని నేచరలిస్ట్ స్కూల్‌లో శిక్షణ పొందారు. వీరి శిక్షణ వ్యయానికి, పర్యావరణహిత ప్లేట్లను, కప్పులను తయారుచేసే యూనిట్ల ఖర్చుకు గవర్నర్ నిధుల నుంచి రూ.15 లక్షలు ఇచ్చారు. శిక్షణ పూర్తిచేసుకున్న యువత శనివారం గవర్నర్‌ను కలిశారు. కార్యక్రమంలో ఎం.దానకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మరో రూ.300 కోట్ల పెట్టుబడులు

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో రూ.300 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు టెలికం ఉత్పత్తుల సంస్థలైన సిరా నెట్‌వర్క్ (తైవాన్), ఎల్‌సీజీసీ రెజల్యూట్ గ్రూప్ (తెలంగాణ) సంయుక్తంగా ముందుకు వచ్చాయి. ఈ సంస్థల ప్రతినిధులు శనివారం సచివాలయంలో ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమయ్యారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. పది ఎకరాల్లో ఏర్పాటు చేసే ఈ పరిశ్రమ ద్వారా 2500 మందికి ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ఇందులో 5జీ నెట్‌వర్క్, మల్టీలేయర్ నెట్‌వర్కింగ్ సొల్యూషన్స్, సర్వర్లు సంబంధిత ఉత్పత్తులు తయారవుతాయన్నారు. ఈ పెట్టుబడితో ఇండో- తైవాన్ మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎలక్ట్రానిక్ పరిశ్రమల్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్‌సిటీలో ఎలక్ట్రానిక్ సిటీ (ఈసిటీ)ని అభివృద్ధి చేయనున్నట్లు శ్రీధర్‌బాబు తెలిపారు. "పరిశ్రమల ఏర్పాటులో పారిశ్రామికవేత్తలకు ఇబ్బంది కలగకుండా సంబంధిత అధికారులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తాం. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకువచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలిస్తాం. వారి అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తాం" అని శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ సమావేశంలో టీజీఐఐసీ సీఈవో మధుసూదన్, టీఫైబర్ ఎండీ వేణుప్రసాద్, సిరానెట్‌వర్క్ ప్రతినిధులు చుయాన్, జాయ్‌భట్టాచార్య, డొగియాస్, ఎల్‌సీజీసీ రెజల్యూట్ గ్రూప్ నుంచి రణ్వీందర్‌సింగ్, గీతాంజలి సభర్వాల్ పాల్గొన్నారు.

# టైంపాస్ మీటింగ్‌లు వద్దు.. అధ్యక్షుడిని త్వరగా ఎన్నుకోండి

- మొదటి పేజి తరువాయి

ఆదివారం కూడా మరో 'టైం పాస్' సమావేశం ఏర్పాటు చేశారని విమర్శించారు. రాష్ట్ర పార్టీకి పూర్తిస్థాయి అధ్యక్షుడిని వీలైనంత త్వరగా నియమించాలని ఆయన పార్టీ అధిష్ఠానాన్ని కోరారు. అయితే, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామక ప్రక్రియకు మరికొంత సమయం పట్టే సూచనలు కనిపిస్తున్నాయి. పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ పూర్తయిన తర్వాతే రాష్ట్ర అధ్యక్షుడి ఎంపికపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముందుగా జాతీయ అధ్యక్షుడి ఎన్నికను పూర్తి చేసి, ఆ తర్వాత పార్టీ, ప్రభుత్వ వ్యవహారాలపై దృష్టి సారించాలని అధినాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం.

# ప్రతి ఇంటా వ్యాపారవేత్తలను తయారు చేయాలనేది సీఎం ఆలోచన

- మొదటి పేజి తరువాయి

" సీఎం పనితీరు, దూరదృష్టిని ప్రధాని ప్రశంసించారు. రాష్ట్ర యువత కలలను అమరావతి నిజం చేస్తుందని ఆయన చెప్పారు. ఏఐ, గ్రీన్ ఎనర్జీ, హెల్త్ రంగాల్లో అమరావతి అభివృద్ధి చెందాలని ప్రధాని ఆకాంక్షించారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంతో కేంద్రం పని చేస్తోందని చెప్పారు. గత పాలకులు అమరావతిలో విధ్వంసం సృష్టించారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసుకోగలమనే నమ్మకం కలుగుతోంది. సీఎం నాయకత్వంలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు సాధ్యమే. ప్రతి ఇంటా వ్యాపారవేత్తలను తయారు చేయాలనేది సీఎం ఆలోచన. అందుకు అనుగుణంగా అందరం కలిసి పని చేస్తాం" అని పార్థసారథి తెలిపారు.

# రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

- మొదటి పేజి తరువాయి

రూ. 7,400 చొప్పున 18.02 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని అన్నారు. కందుల ధర రూ.6,500కు పడిపోయినా.. రూ.7,550 చొప్పున 55 వేల మెట్రిక్ టన్నులు కొన్నామన్నారు. సీసీఐ ద్వారా రూ.1400 కోట్ల విలువైన పత్తిని కొనుగోలు చేసి ఆ రైతులను ఆదుకున్నామని చెప్పారు. పొగాకు బోర్డుతో సంప్రదించి.. 20 కి.మీ మేర రవాణా ఖర్చులు భరించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రూ.3 వేల కోట్ల ధర స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో చెప్పిన వైకాపా... గతంలో కేవలం రూ.1,525 కోట్లే ఖర్చు చేసిందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తోందని స్పష్టం చేశారు. జగన్ ఒకసారి ప్యాలెస్ నుంచి బయటికి వచ్చి నిజానిజాలు తెలుసుకోవాలని హితవు పలికారు.

## ఓవైపు ఎండలు, మరోవైపు పిడుగులు... ఏపీ వాతావరణ పరిస్థితులపై ఆసక్తికర అప్ డేట్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులపై రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ స్పందించారు. ఒకవైపు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, మరోవైపు పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సోమవారం, మంగళవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని కూర్మనాథ్ వివరించారు. అదే సమయంలో, రాబోయే రెండు రోజులు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు కూడా అధికంగా నమోదయ్యే సూచనలు ఉన్నాయని, కొన్ని చోట్ల 41.5 డిగ్రీల నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు.ఆదివారం నాడు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందని ఆయన సూచించారు.నేటి ఉష్ణోగ్రతల వివరాలను వెల్లడిస్తూ, తిరుపతి జిల్లా మంగనెల్లూరులో అత్యధికంగా 42.8 డిగ్రీల సెల్సియస్, ప్రకాశం జిల్లా బొట్లగూడూరులో 41.5 డిగ్రీలు, పల్నాడు జిల్లా క్రోసూరులో 41 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని కూర్మనాథ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఎండ తీవ్రత నుంచి, అలాగే పిడుగుల బారి నుంచి రక్షణ చర్యలు తీసుకోవాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది.

# కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని అనగదొక్కుతుంది.

- అందరం ఒకటై రాజ్యాంగాన్ని కాపాడుకోవాల నీ గ్రామ గ్రామాన ర్యాలీ ప్రదర్శన.
- పాశం సత్తిరెడ్డి.







**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే3.** రాజ్యాంగ రక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పిలుపునిచ్చారు శనివారం మండల పరిధిలోని వెంకటాపురం.చిత్తాపురం గ్రామాలలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి ఆయన ర్యాలీని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పదేళ్లుగా దేశంలో ప్రజాస్వామ్యమనేది లేకుండా నియంత పాలిస్తోందని మండిపడ్డారు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ యాత్రను ప్రజాస్వామ్యాన్ని రక్షించే ఉద్దేశంతో చేపడుతున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షులు బి వెంకటేశం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బద్దం సంజీవరెడ్డి చెరుకు శివయ్య గౌడ్ శ్రీ మత్స్యగిరిగుట్ట ధర్మకర్త ఈతప రాములు కాసుల వెంకన్న కొండూరు సాయి చిత్తాపురం గ్రామ శాఖ అధ్యక్షులు పి వెంకట్ రెడ్డి కార్యదర్శి సిహెచ్ స్వామి సిహెచ్ ప్రతాప్ రెడ్డి ఆర్ లక్ష్మయ్య సిహెచ్ హరికృష్ణ వి అంజయ్య జె శ్రీను సిహెచ్ రవీందర్ రెడ్డి కే జంగయ్య కే శంకరయ్య జె రవి బి హరి నరేష్ నరసింహ మల్లయ్య మల్లేశం సురేష్ రోశయ్య మమత మంజుల వీరమ్మ మాధవి పుల్లమ్మ పారిజాత ఎం మల్లేశం వి కృష్ణ పి యాదయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాల రాస్తుంది.

- మన హక్కులను కాపాడుకోవాలంటే రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి.
- పాశం సత్తిరెడ్డి.







**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు మే 3.** భారతదేశంలో రాజ్యాంగ పరిరక్షణ కోసమే కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పేర్కొన్నారు శనివారం మండల పరిధిలోని గుర్నాథ్ పల్లి.వేములకొండ. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖల ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీనీ మండల నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి.మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు డాక్టర్ అంబేద్కర్. గాంధీ పూలే లాంటి గొప్పవాళ్ల ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు ఈ పాదయాత్ర ద్వారా ప్రజలలో చైతన్యం కల్పించి రాజ్యాంగ విలువల వల్ల అవగాహన పెంచే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు దేశవ్యాప్తంగా రాజ్యాంగ విలువలపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బద్దం సంజీవరెడ్డి చెరుకు శివయ్య గౌడ్ మత్స్యగిరిగుట్ట ధర్మకర్త ఈతాప రాములు చిలుగూరి సత్తిరెడ్డి కాసుల వెంకన్న కొండూరు సాయి మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి వేములకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఎరుపుల వెంకటేశం ఉపాధ్యక్షులు కాడిగళ్ల రవి కార్యదర్శి ఏనుగుల నరసింహ మాజీ ఉపసర్పంచ్ కట్ట సత్తయ్య పులిపలుపుల రాములు గౌడ్ ఎస్.కె రసూల్ గుర్నాథ్ పల్లి. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తోట భాస్కర్ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు డి రామసొక్కం టి నరసింహ టి నవీన్ టీ ముత్తయ్య టి వెంకటేశం కే రామనర్సయ్య వి మల్లయ్య జె రాములు కె రమేష్ లింగయ్య బి సాయి ఎన్ మత్స్యగిరి టి సాయికుమార్ కే బాలయ్య కె రాములు బి రాములు జె రాకేష్ డి స్వామి తదితరులు పాల్గొన్నారు

# కుల గణన నిర్ణయం అద్వితీయం.. అమోఘం

- కేంద్ర ప్రభుత్వానికి బీసీ వర్గాలు రుణపడి ఉంటాయి
- బిసి జెఎసి అధ్యక్షులు పాల్వంచ రామారావు
- పూలే-అంబేద్కర్ అధ్యయనవేదిక కృతజ్ఞతా సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి
- పకడ్బందీగా కార్యాచరణ చేసి.. అందరికీ సామాజిక న్యాయం జరిగేలా చూద్దాం : నెల్లూరి




**సి కె న్యూస్ ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కుల గణన నిర్ణయం అద్వితీయం, అమోఘమని బీసీ జెఎసి అధ్యక్షులు పాల్వంచ రామారావు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ కేబినెట్ రాబోయే జనగణనలోనే కుల గణనను కూడా పూర్తి చేయాలని నిర్ణయించిన సందర్భంగా గత రెండు రోజులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఓబీసీ వర్గాలు మోడీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సంబురాలు నిర్వహించుకుంటున్నాయి. అందులో భాగంగా పూలే-అంబేద్కర్ అధ్యయన వేధిక ఆధ్వర్యంలో ఓబీసీ కులాలకు చెందిన పలువురు నేతలు మోడీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకు ఖానాపురంలోని సంఘం కార్యాలయంలో శనివారం అత్యవసరంగా సమావేశమయ్యాయి. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ దగాకోరు కాంగ్రెస్ ఓటు రాజకీయం చేస్తూ ఇంతకాలం కుల గణన ప్రస్తావన లేకుండా కుట్రపూరితంగా వ్యవహరించిందని ఆరోపించారు. బీహార్ ఎన్నికల కోసమే బీజేపీ కుల గణనను ముందుకు తెచ్చిందని ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు ఇప్పటికే ఆరాష్ట్రంలో కుల గణన జరిగిన విషయాన్ని తెలుసుకోవాలని, నోటికొచ్చినట్లు మాటలు జారితే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. కేవలం ముస్లింల ఓటు బ్యాంకు కోసమే కాంగ్రెస్ ఇంతకాలం కుల గణనను విస్మరించిందని, ఇప్పుడేదో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతోనే ఈ ప్రక్రియ ప్రారంభమైందంటూ.. అందుకు రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు పాలాభిషేకాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఏప్రభుత్వంలో ప్రజలు ఎలాంటి మేలు జరుగుతుందనే విషయాన్ని అందరూ గమనిస్తున్నారని, మాయ మాటలు చెప్పినంత మాత్రాన అబద్ధాలు నిజాలు కావాలని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, తమిళనాడు సహ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనమండలి సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డిలకు బిజెపి ఖమ్మం జిల్లా తరుపున కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కుల గణనకు సహకరించడం ద్వారా ఓబీసీ కులాలకు సామాజిక న్యాయం కోసం తోడ్పాటునందించాలని ఈ సందర్భంగా కుల సంఘాలను కోరారు. అనంతరం బిసి జెఏసి అధ్యక్షులు పాల్వంచ రామారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని ఓబీసీ కుల సంఘాలు స్వాగతిస్తున్నాయని, ఇంతటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. కుల గణనకు తమ తోడ్పాటు ఖచ్చితంగా ఉంటుందని, ఎవరైనా అడ్డుపడితే బీసీ జెఏసీ తరుపున పోరాటాలు చేయడానికైనా సిద్ధమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మద్ధతు ప్రకటించిన పాల్వంచ రామారావుకు బిజెపి జిల్లా అధ్యక్షులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య యాదవ్, ఓబీసీ మోర్చా ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖా సత్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, పూలే-అంబేద్కర్ అధ్యయన వేదిక నాయకులు టివి.రాజు, బివి.రాఘవులు, పెరుగు వెంకట రమణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

- వేసవికాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.
- వడగాలులకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి.
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 03,** ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ . శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐ డి ఓ సి కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. వడ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మద్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల మద్యలో ఎట్టి పరిస్థితుల లో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

ఎండాకాలం లో నిలిపి ఉన్న వాహనాలలో పిల్లలు పెంపుడు జంతువులను వదల వద్దని, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని , చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు.

అలాగే చిన్నారులు, వయోవృద్దులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్వి చక్రవాహనాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటితో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడు కోవచ్చున్నారు.

చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108 కు ఫోన్ చేసి చికిత్స, అవసరమైన మందులు పొందాలని, అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు.

## బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలి కందుల నాగరాజు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 03 :** బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలనివిశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు అన్నారు.32 వ వార్డులో బాల్య వివాహాల నిర్మూలనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కందుల నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయంలో ముఖ్యంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహం వలన పిల్లలపై ఎటువంటి దుష్పరిణామాలు ఏర్పడతాయో విశదీకరించాలన్నారు. బాల్య వివాహం నిషేధ చట్టం 2006 గురించి వివరించారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, ఇందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, ఒక లక్ష రూపాయలు జరిమానా విధిస్తారని తెలియచెప్పాలన్నారు. బాల్య వివాహంపై సమాచారాన్ని 112 లేదా చైల్డ్ లైన్ 1098 నంబర్ కు తెలియజేయాలన్నారు. ఎక్కడా ఒక్క బాల్య వివాహం కేసు కూడా నమోదు అవ్వకూడదన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమన్నారు. హాట్ స్పాట్లను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. బాల్య వివాహాలు జరగకముందు జరిగిన తర్వాత కూడా కేసులు పెట్టవచ్చునన్నారు. అటువంటి వారిని గుర్తించినట్లయితే 1098కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. తెలిపిన వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఈ సమాచారాన్ని సక్రమంగా పంపితే బాల్యవివాహాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎం ఎస్ కె, ఏ డబ్ల్యూ,డబ్ల్యూ, ఆశ సిబ్బందితోపాటు వాసవి మహిళా మండలి సభ్యురాలు టి షర్మిల, అంగన్ వాడి టీచర్లు ఆర్ టి ఎల్ మంగరాజు, టి పార్వతి ,పి గౌతమి, ఎం.బిందు, డబ్ల్యు, డబ్ల్యు ,పి.ఎస్ సభ్యులు, ఏ.సరోజ, ఎస్. కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లను పరిశీలించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పోరిక సాయి శంకర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 03,** భద్రాచలం పట్టణ కేంద్రంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సహకారం తో భద్రాద్రి పట్టణ అభివృద్ధి కోసం పలు సీసీ రోడ్లు మరియు సైడ్ కాలువలు పనులను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు పోరిక సాయి శంకర్. వారి వెంట మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగాల శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎడారి ప్రదీప్, ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు సూరంపూడి రాంప్రసాద్, జిందా ఖాన్, ప్రశాంత్, మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు వంశీ నాయక్, బయ్యారం పిఏసిఎస్ డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి,రామ్ రెడ్డి తదితరులు ఉన్నారు...

## కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే-3:** రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శనివారం, నగరం లోని తన క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథక 163 మంది లబ్ధిదారులకు కోటి 63 లక్షల 18 వేల 900 రూపాయలు గల చెక్కులను పంపిణీ చేశారు.

ఈకార్యక్రమంలో ఖమ్మం నగర కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# పలుగు, పారా పట్టి ఇంకుడుగుంత తవ్విన కలెక్టర్..

- తట్ట ఎత్తిన అదనపు కలెక్టర్...
- ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టేందుకే ఇంకుడు గుంతలు : జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 03,** బూర్గంపాడు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పలుగు పారా పట్టి ఇంకుడు గుంత తవ్వారు. శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బూర్గంపాడు మండలం బూర్గంపాడులో గల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా జల్ స%శీ%చెయ్ జెన్ భాగీ దారి లో ప్రతి ప్రభుత్వ కార్యాలయం, వసతి గృహాలు, ఆసుపత్రులు మరియు పాఠశాలల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని చెప్పడమే కాకుండా వెంటనే పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణానికి పలుగు పారా పట్టి స్వయంగా కలెక్టర్ ఇంకుడు గుంతని తవ్వడం ప్రారంభించారు కలెక్టర్ వెంట ఉన్న స్థానిక సంస్థలు కలెక్టర్ విద్యా చందన మరియు అధికారులు తట్టలతో మట్టి ఎత్తిపోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంకుడు గుంతల నిర్మాణానికి వేసవినే మంచి తరుణం అని, ఈ కాలంలో తవ్వకుంటే.. వర్షాకాలం నాటికి నీటిని భూమిలోకి ఇంకించవచ్చు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పట్టణాలు, గ్రామాల్లో ఇంట్లో ఇంకుడుగుంత తవ్వుకుంటే మంచిది అని అన్నారు.ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసిపట్టాలంటే ఇంకుడు గుంత తప్పని సరిగా నిర్మించాలి అన్నారు. ఇంకుడు గుంత యొక్క కొలతలు ఒకటి మీటర్ వెడల్పు ఒక మీటర్ పొడవు మరియు ఒక మీటర్ లోతు తో ఒక గుంటను తీసి అందులో అందుబాటులో దొరికే శిధిలాల వ్యర్థాలు మరియు చిన్న చిన్న రాళ్ళను నింపితే సరిపోతుందన్నారు. పాఠశాల ప్రాంగణం అంత పరిశీలించి పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, పాఠశాల భవనం ఎక్కడైనా లీకేజీ ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఒక డార్మెటరీ హాలు మరియు రెండు తరగతి గదులు జన్మించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సిపిఓ సంజీవరావు ను ఆదేశించారు. ఇంకా ఏమైనా పాఠశాలల్లో చేయవలసిన మరమత్తులు, పరిష్కరించాల్సిన సమస్యలను నివేదిక అందించాలని పాఠశాల తరఫున ప్రారంభం నాటికి అన్ని సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించినందుకు గాను ప్రిన్సిపల్ గీత జ్యోతి నీ కలెక్టర్ అభినందించారు. బూర్గంపాడు మండల పర్యటనలో భాగంగా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర ఉన్నత పాఠశాల, మరియు జూనియర్ కాలేజ్, మొరంపల్లి బంజర లోని పీ హెచ్ సీ సెంటర్, నాగినేని ప్రోలు లోని హై స్కూల్ మరియు అంగన్వాడీ సెంటర్లను కలెక్టర్ స్వయంగా పలుగు, పారా పట్టి ఇంకుడు గుంతను తవ్వి అందరిని ప్రోత్సాహించారు .

అనంతరం కలక్టర్ నాగినేనిప్రోలు పంచాయతీలోని నర్సరీని పరిశీలించి మరియు లక్ష్మీపురంలోని ఉపాధి హామీ ద్వారా మునగ సాగును కూడా పరిశీలించి చాలా బాగుందని మెచ్చుకున్నారు. సారపాక లోని పాఠశాల పిల్లల ఏకరూప దుస్తుల తయారీ కేంద్రం ని పరిశీలించి మే నెల చివరి నాటికి ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలని ఆదేశించారు .

ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి మరియు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువతకు వెల్డింగ్ పర్నిచర్ తయారీపై ప్రత్యేక శిక్షణ ప్రారంభం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా ప్రారంభమైన శిక్షణ కార్యక్రమం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 03,**గతంలో ఐ.టి.ఐ. వెల్డింగ్ ట్రేడ్‌లో శిక్షణ పొంది, ప్రస్తుతం వెల్డింగ్‌ను జీవనోపాధిగా ఎంచుకున్న జిల్లాలోని వివిధ మండలాల 20 మంది గిరిజన యువతకు, రుద్రంపూర్‌లోని ఐ.టి.ఐ. కాలేజీలో ఒక నెలపాటు బెడ్స్, టేబుల్స్, ఆఫీస్ చైర్స్ తయారీపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ (ఎస్ సి ఏ) స్కీం ద్వారా అమలు చేయబడుతోంది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శనివారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు మరియు హాస్టళ్లకు అవసరమైన పర్నిచర్‌ను ఇప్పటివరకు ఇతర జిల్లాల నుంచి తెప్పించేవారు. ఇకపై ఈ అవసరాలను స్థానికంగా శిక్షణ పొందిన యువత ద్వారానే తీర్చే విధంగా చర్యలు తీసుకుంటాం," అన్నారు. అలాగే, ఇతర మండలాల్లో వెల్డింగ్ శిక్షణ పొందిన గిరిజన యువకులకు కూడా అవకాశాలు కల్పిస్తామని, శిక్షణ అనంతరం వారికి టూల్‌కిట్లు మరియు అవసరమైన యంత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) విద్యా చందన, ఐ.టి.ఐ. కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్, స్టాఫ్ సభ్యులు మరియు ఎపియం (ఫాం) ఎల్. వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొదటి త్రైమాసికంలో 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించాలి.

- 1200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించాలి.
- అన్ని ఏరియాల సమీక్ష సమావేశంలో సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 03,**ఈ ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తికి పూర్తిగా అనుకూలంగా ఉండే మొదటి త్రైమాసిక కాలాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని, 1200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఏరియాల జనరల్ మేనేజర్ లను ఆదేశించారు.

శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన అన్ని ఏరియాల సమీక్ష సమావేశంలో ఆయన ఉత్పత్తి, బొగ్గు రవాణా తదితర అంశాలపై సమీక్షించారు. గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలలో సాధించిన బొగ్గు రవాణా 5.66 మిలియన్ టన్నులపై 2.7 శాతం వృద్ధితో ఈ ఏప్రిల్ లో 5.81 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా సాధించామని, అలాగే గత ఏడాది ఏప్రిల్ నెలలో సాధించిన 36.18 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ పై 10.6 శాతం వృద్ధితో ఏప్రిల్ లో 40 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించామని, ఇదే ఒరవడిని కొనసాగిస్తూ లక్ష్యాలు సాధించాలని ఛైర్మన్ సూచించారు.

ఒడిశా రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకులో పనిచేసేందుకు సూపర్వైజర్ సిబ్బందిని ఎంపిక చేసి నెల రోజుల్లోగా అక్కడికి పంపించాలని ఆదేశించారు. కొత్తగా నియమించబడిన ఉద్యోగులను భూగర్భ గనుల్లో పనిచేసే విధంగా పోస్టింగులు ఇవ్వాలని కోరారు. సింగరేణి సంస్థలో మహిళా ఉద్యోగినిల సంఖ్య పెరిగిన రీత్యా వీరి నిర్వహణలో నడిపించడానికి ఒక ఓపెన్ కాస్ట్ గనిని మరియు ఒక భూగర్భ గనిని ఎంపిక చేయాలని, ముందుగా ఒక పూర్తి షిఫ్టును కేవలం మహిళల చేతనే నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బొగ్గు రవాణా మరియు నాణ్యతపై కూడా ఆయన సమీక్షించారు. నాణ్యత సరిగా లేనట్లయితే బొగ్గు అమ్మకాలు కుంటుబడతాయని, వినియోగదారులు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. కనుక నాణ్యతపై కిందిస్థాయి నుంచి పైస్థాయి అధికారుల వరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా పూర్తి పనిగంటలు సద్వినియోగం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (పీపీ మరియు పర్సనల్) కె.వెంకటేశ్వర్లు, జీఎం (సీపీపీ) ఎ.మనోహర్, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ చంద్ర పరిగెన్, జీఎం మార్కెటింగ్ రాజశేఖర రావు, కార్పొరేట్ జీఎం లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ సంకల్ప ఫలితమే... బిజెపి కుల గణన నిర్ణయం.

- యూత్ అధ్యక్షులు జక్కజంగారెడ్డి కంచనపల్లి గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 3.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కాంచనపల్లి గ్రామంలో.

మీడియాతో మాట్లాడుతూ.

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ఫలితమే, అతని సంకల్పమే దేశంలో జన గణన తో పాటు కుల గణన చేయాలని,భారత్ జూడో యాత్రలో సందర్భంగా రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు గ్రామాల్లో వివిధ కులాల గురించి కూలంకషంగా పరిశీలన జరిపారని అన్నారు, ఈ అంశాన్ని కూలంకషంగా అవగాహన చేసుకుని భారతదేశంలో కుల గణన అత్యంత ఆవశ్యకమని గుర్తించి తన సంకల్పాన్ని ప్రకటించారన్నారు. జన గణనతోపాటు కుల గణన జరుగుతే ఎవరి వాటా ఎంత ఉందో స్పష్టమవుతుందని పేర్కొన్నారని వెల్లడించారు. రాహుల్ గాంధీ సంకల్పం సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన తో తెలంగాణలో కుల గణన చేపట్టి విజయవంతమయ్యారని వివరించారు.

అసెంబ్లీలో చారిత్రాత్మక తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదింపజేసి పార్లమెంట్లో సైతం దీనిని ఆమోదించాలని కేంద్రానికి పంపినట్టు తెలిపారు.

అలాగే దేశవ్యాప్తంగా అన్ని పార్టీలను, బీసీ సంఘాలను కూడగట్టి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. దీనిని గమనించిన బిజెపి ప్రభుత్వం కుల గణన విషయాన్ని పక్కన పెడితే ప్రజలు ఊరుకోరనీ, తమ పరిస్థితి ఘోరంగా ఉంటుందని భావించి తప్పనిసరి పరిస్థితుల్లో ఈరోజు జన గణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. తమ అగ్రనేత రాహుల్ గాంధీ సంకల్పానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా నిర్ణయం చేసినందుకు బిజెపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు వెల్లడించారు. జన గణనలో కుల గణన చేస్తామని చెప్పామని దాన్ని చేసి చూపించామని అన్నారు. దీనికి ప్రధాన కారకులైన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాహుల్ గాంధీ జోడోయాత్ర ఫలితమే. బిజెపి కులగనన నిర్ణయం.

- ఎస్ కే రసూల్ వలిగొండ మండలం కో ఆప్షన్ నెంబర్ వేములకొండ గ్రామం.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 3.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో.(మీడియాతో మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ఫలితమే, అతని సంకల్పమే దేశంలో జన గణన తో పాటు కుల గణన చేయాలని,భారత్ జూడో యాత్రలో సందర్భంగా రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు గ్రామాల్లో వివిధ కులాల గురించి కూలంకషంగా పరిశీలన జరిపారని అన్నారు, ఈ అంశాన్ని కూలంకషంగా అవగాహన చేసుకుని భారతదేశంలో కుల గణన అత్యంత ఆవశ్యకమని గుర్తించి తన సంకల్పాన్ని ప్రకటించారన్నారు. జన గణనతోపాటు కుల గణన జరుగుతే ఎవరి వాటా ఎంత ఉందో స్పష్టమవుతుందని పేర్కొన్నారని వెల్లడించారు. రాహుల్ గాంధీ సంకల్పం సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన తో తెలంగాణలో కుల గణన చేపట్టి విజయవంతమయ్యారని వివరించారు.

అసెంబ్లీలో చారిత్రాత్మక తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదింపజేసి పార్లమెంట్లో సైతం దీనిని ఆమోదించాలని కేంద్రానికి పంపినట్టు తెలిపారు.

అలాగే దేశవ్యాప్తంగా అన్ని పార్టీలను, బీసీ సంఘాలను కూడగట్టి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. దీనిని గమనించిన బిజెపి ప్రభుత్వం కుల గణన విషయాన్ని పక్కన పెడితే ప్రజలు ఊరుకోరనీ, తమ పరిస్థితి ఘోరంగా ఉంటుందని భావించి తప్పనిసరి పరిస్థితుల్లో ఈరోజు జన గణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. తమ అగ్రనేత రాహుల్ గాంధీ సంకల్పానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా నిర్ణయం చేసినందుకు బిజెపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు వెల్లడించారు. జన గణనలో కుల గణన చేస్తామని చెప్పామని దాన్ని చేసి చూపించామని అన్నారు. దీనికి ప్రధాన కారకులైన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే వంశీకృష్ణ జనవాణి నియోజకవర్గ ప్రజలకు ఒక వరం జనసేన కార్పొరేటర్ మహ్మద్ సాదిక్ హర్షం





**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 03 :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ సీతంపేటలోని జనసేన జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రతి రోజు నిర్వహిస్తున్న 'జనవాణి- పబ్లిక్ గ్రీవెన్' కార్యక్రమం విశాఖ దక్షిణ నియోజకవర్గ ప్రజలకు ఒక వరంగా నిలిచి, అపూర్వ విజయాన్ని సాధించిందని జనసేన పార్టీ ఉత్తరాంధ్ర కో - కన్వీనర్ మరియు జీవీఎంసీ కార్పొరేటర్ మహ్మద్ సాదిక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే కి విన్నవించే అవకాశం పొందుతున్నారు. 'జనవాణి' నియోజకవర్గంలోని ప్రజల నుండి అనూహ్య స్పందనను రాబట్టడమే కాకుండా, సమస్యలను తక్షణమే పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తోందని సాదిక్ కొనియాడారు. ఈ కార్యక్రమం ప్రజలలో విశ్వాసాన్ని పెంపొందించి, ప్రభుత్వంతో వారి అనుబంధాన్ని బలోపేతం చేస్తోందని ఆయన అన్నారు.

విశాఖ దక్షిణ నియోజకవర్గ ప్రజల తరపున, ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ కి సాదిక్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రారంభమైన ఈ కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారంలో ఒక మైలురాయిగా నిలిచిందని సాదిక్ అన్నారు . సమస్య పరిష్కార దిశగా జనవాణి కార్యక్రమంలో కృషి జరుగుతోంది అని సాదిక్ పేర్కొన్నారు.

# నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా

సద్వినియోగపరచుకోండి జిల్లా ఉపాధికల్పన శాఖాదికారి కొండపల్లి శ్రీరామ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 03,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని నిరుద్యోగ యువతీ యువకులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని మండలాల బ్రాంచ్ ల పనిచేయుటకు మొత్తం 30 ఖాళీలకు గాను ఉద్యోగాలు కలిపించేందుకు, ఉపాధి కల్పనా శాఖా ఆద్వర్యంలో ఈ నేల 05/ మే సోమవారం నాడు జాబ్ మేళ, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీస్ ఎంపీడీవో కార్యాలయం ఆపోజిట్ రామాలయం బాబు క్యాంపు కొత్తగూడెం నందు నిర్వహించ బడుతుంది. కావున ఈ సదావకాశాన్ని 25 నుండి 33 సంవత్సరముల గల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధికల్పనశాఖాదికారి కొండపల్లి శ్రీరామ్ తెలియచేయుచున్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ కొత్తగూడెం నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ యూనిటీ నందు డిగ్రీ బి.టెక్ చదివిన నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశం కల్పించడం జరుగుతుంది జీతము 17,500 నుండి 35వేల రూపాయలు వరకు ఉంటుందని తెలియజేసినారు

## కొత్తగూడెం ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 03,సింగరేణి వ్యాప్తముగా 11 ఏరియాలలో ప్రతీ ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్ లలో భాగముగా ఈ ఏడాది కూడా సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యం లో 2025-26 సంవత్సరంకు గాను 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు (బాలురు మరియు బాలికలకు) మరియు కొత్తగూడెం పరిసర ప్రాంతాల పిల్లలకు ఈ నెల 3వ తారీఖు నుండి 28.05.2025 వరకు అనుబవజ్ఞులైన శిక్షకులచే సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహణలో భాగంగా శనివారంన కొత్తగూడెం ఏరియా ఎస్ ఓ టు జిఎం జివి కోటిరెడ్డి ముఖ్య అతిథిగా శిక్షణ శిబిరాన్నికి హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎస్ ఓటు జిఎం మాట్లాడుతూ వేసవి సెలవులలో సింగరేణి ఉద్యోగస్తుల 18 సంవత్సరాలలోపు పిల్లలు (బాలురు మరియు బాలికలు) కు సింగరేణి సంస్థ ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి చిన్నారులకు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని క్రీడలు మానసిక ఉల్లాసానికి మరియు శారీరక దారుఢ్యానికి మరియు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి అందువల్ల పిల్లలలో క్రీడా స్ఫూర్తితో పాటు వ్యక్తిగత వికాసాన్ని కూడా ఉపయోగకరంగా ఉంటుందని అందువలన ఈ శిక్షణ శిబిరానికి క్రమశిక్షణతో, నిబద్ధతతో శిక్షణ సమయాలలో హాజరై పిల్లలందరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

అనంతరం క్రీడలకు శిక్షణ ఇచ్చే కోచ్ లతో పరిచయ కార్యక్రమం నిర్వహించి అనంతరం వాలీబాల్ క్రీడను పిల్లలతో ఆడడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ వి.మల్లికార్జున రావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డిజిఎం (పర్సనల్), బి.శివకేశవరావు, హానర్బుల్ సెక్రెటరీ ఎండి. ఖలీల్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జె.రాంబాబు స్పోర్ట్స్ నెంబర్ సిహెచ్.సాగర్, కే.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రుద్రంపూర్ ప్రిన్సిపాల్ బాలాజీ, స్కూల్ ఆటల అధ్యాపకులు కవిత అలాగే క్రీడలకు శిక్షణ ఇచ్చు శిక్షకులు మరియు క్రీడలను నేర్చుకొనుటకు వచ్చిన పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో విఠల్ రావు నగర్ లో ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగ పరచుకోండి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 03,శనివారం ఏడున్నర గంటలకు మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని విఠల్ రావు నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సింగరేణి వైద్య విభాగం మరియు సింగరేణి సేవా సమితి సంయుక్త నిర్వహణలో నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని విఠల్ రావునగర్ ఏరియా ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని మణుగూరు ఏరియా అధికార ప్రతినిధి సలగల రమేష్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి భూ నిర్వాసిత ప్రభావిత గ్రామాలలో సింగరేణి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తోందని అందులో భాగంగానే విఠల్ రావునగర్ లో కూడా ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నామని సింగరేణి ఏరియా హాస్పిటల్ వైద్యులచే వైద్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు వారు తెలిపారు. సీజనల్ వ్యాధులపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు

## విద్యతోపాటు క్రీడలు కూడా ప్రతి ఒక్కరికి అవసరం.

- యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో వేసవి శిక్షణా శిబిరాలు ప్రారంభం.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 03,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో వేసవి శిక్షణా శిబిరాలను ప్రారంభించారు. అందులో భాగంగా శనివారం రోజు జిల్లా ఒలంపిక్ సెక్రెటరీ అయినటువంటి యుగంధర్ రెడ్డి జిల్లా అథ్లెటిక్ సెక్రటరీ అయినటువంటి మహేందర్ మరియు జిల్లా కోచ్ నాగేంద్ర మరియు భద్రాచలం కోచ్ గిరి ప్రసాద్ చేతుల మీదుగా భద్రాచలం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలంపిక్ సెక్రెటరీ అయినటువంటి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలు కూడా ప్రతి ఒక్కరికి అవసరమని ఈ యొక్క క్యాంపును ప్రతి క్రీడాకారులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు క్రీడలలో రాణించి ఎంతోమంది రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో రాణించి పేరు తెచ్చుకున్నారు ఇదే తరహాలో చివరలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ విద్యతోపాటు క్రీడలను కూడా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ కే మహేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈరోజు నుండి భద్రాచలం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు ఏర్పాటుచేసినటువంటి ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోగలరు అని తెలియజేయడం జరిగింది మరియు సీనియర్ అథ్లెటిక్ అయినటువంటి ఎస్.కె .అమ్రిన్ ని బి పృద్విక పవన్ సంజయ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సమ్మర్ క్యాంప్ ఇంచార్జ్ జే గిరి ప్రసాద్ మరియు బిపిఎల్ స్కూల్ పిఈటి దుర్గారావు మరియు పిఈటి బాబురావు పలువురు పాల్గొన్నారు.

## దేవన్నపేటలోని దేవాదుల పంపు హౌస్ ను సందర్శించి సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి.

సి కె న్యూస్ మే 3 శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.దేవన్నపేట లోని దేవాదుల పంపు హౌస్ ను సందర్శించి, త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నీటి పారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారులతో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి . సమీక్షా సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. అనంతరం ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద టన్నెల్ నిర్మాణ పనులను మంత్రులు, ఎమ్మెల్యేలు పరిశీలించారు. సమీక్షా సమావేశంలో దేవాదుల ప్రాజెక్టును పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావాలంటే దానికి చేపట్టాల్సిన పనులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. దేవాదుల ప్యాకెజీ-6పనులను వేగంగా పూర్తి చేయాలని కోరారు. అలాగే ధర్మసాగర్ నుండి ఘనపూర్ రిజర్వాయర్ కు నిరంతరం రెండు పంపులు రన్నింగ్ అయితేనే స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, వర్ధన్నపేట, జనగామ నియోజకవర్గాల రైతులకు సాగు నీరు అందించగలమణి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రులకు తెలిపారు.

అనంతరం మంత్రులు మాట్లాడుతూ,
దేవాదుల ప్రాజెకక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పం తో ప్రభుత్వం ఉన్నది.



2ఏళ్లలో దేవాదులను 100శాతం పూర్తి చేస్తాం.
నిర్దేశించిన ఆయకట్టుకు సాగు నీరు అందిస్తాం.
తక్కువ ఖర్చులో ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించాలన్నదే ప్రభుత్వ ఆలోచన.
నీటి పారుదల శాఖకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది.అందులో భాగంగానే 23వేల కోట్ల నిధులను నీటి పారుదల శాఖకు కేటాయించింది.
ఈ ఆర్థిక సంవత్సరంలోనే 5లక్షల కొత్త ఆయకట్టుకు సాగు నీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.
అందుకు అనుగుణంగానే పనులు పూర్తి చేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నాం.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, నీటి పారుదల శాఖ స్పెషల్ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా కలెక్టర్, నీటి పారుదల శాఖ ఉన్నతతాధికారులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు యోధుడు, ప్రముఖ న్యాయవాది గురుప్రసాద్ మృతి.



- సంతాపం తెలిపిన పువ్వాడ, కూనంనేని.
- కొత్తగూడెం మెడికల్ కళాశాలకు మృతదేహం అప్పగింత.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 03,కొత్తగూడెం : భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, కమ్యూనిస్టు పార్టీ యోధులు, ప్రముఖ న్యాయవాది ఆళ్ల గురుప్రసాద రావు (93) అనారోగ్యం తో శనివారం విశాఖపట్నంలో మృతి చెందారు. గురుప్రసాద రావు మృతి పట్ల సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు, కొత్తగూడెం తాలూకాకు అనేక దశాబ్దాలపాటు కమ్యూనిస్టు పార్టీకి నాయకత్వం వహించి ప్రజలకు, కార్మికవర్గానికి, రైతాంగానికి గురుప్రసాద్ సేవలందించారని, పాల్వంచ, కొత్తగూడెం, పినపాక, బూర్గంపాడు, భద్రాచలం ప్రాంతంలో పార్టీ విస్తారణకు కృషిచేశారన్నారు. న్యాయవాదిగా అన్యాయానికి గురవుతున్న పేదవర్గాలకు అండగా నిలిచారని కొనియాడారు. ఆదివారం గురుప్రసాద్ మృతదేహాన్ని వైద్యవిద్యార్థులకు పరిశోధన నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలకు అప్పగించనున్నట్లు కూనంనేని తెలిపారు. పార్టీ శ్రేణులు, అభిమానుల సందర్శనార్థం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవంలో గురుప్రసాద్ పార్థివదేహాన్ని ఉంచనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు.

## జిల్లాలో వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో పెరిగిన ప్రసవాల సంఖ్య.

- రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ప్రజా ప్రతినిధులు మరియు జిల్లా కలెక్టర్ స్పెషల్ ఫోకస్.
- డిసిహెచ్ఎస్, సూపరిండెంట్లు మరియు వైద్య సిబ్బంది సమన్వయంతో మంచి ఫలితాలు.
- పెరిగిన నార్మల్ డెలివరీలు, తగ్గిన సిజేరియన్ సెక్షన్లు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 03,జిల్లా వ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్న వివిధ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులైన భద్రాచలం, చర్ల, అశ్వరావుపేట, మణుగూరు, బూర్గంపాడు, పాల్వంచ మరియు ఇల్లందులలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతంలో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీవ్రంగా ఉండేది. రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు మరియు ప్రజాప్రతినిధులు వివిధ సందర్భాలలో వైద్యుల కొరత పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు సూచించగా, జిల్లా కలెక్టర్ అదనపు ప్రోత్సాహకాలు ప్రకటించి నోటిఫికేషన్ ఇవ్వవలసిందిగా డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబుని ఆదేశించారు. ప్రోత్సాహకాలతో కూడిన వేతనాలపై ఆకర్షితులైన వివిధ స్పెషలిస్ట్ డాక్టర్లను మారుమూల ప్రాంతాలైన వివిధ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో నియమించడం జరిగింది. స్థానికంగానే ప్రసూతి వైద్యులు, పిల్లల వైద్యులు, మత్తు మరియు రేడియాలజీ డాక్టర్లు అందుబాటులో ఉండటం, రోగులకు మంచి చికిత్స అందుతుండటంతో ప్రజలు సర్కారు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. ఎప్పటికప్పుడు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, అధికారుల సమన్వయం, జిల్లా కలెక్టర్ సహకారంతో మౌలిక సదుపాయాల ఏర్పాటు మరియు 24 గంటలు అందుబాటులో డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది, అందుబాటులో ల్యాబ్ టెస్టులు, గర్భిణీ స్త్రీలకు చేసే ఎఎన్సి మరియు టిఫ్ఫా స్కాన్లు, అందుబాటులో ప్రసవానికి సంబంధించిన మందులు ప్రసూతి వార్డుల్లో ఏసీలు మరియు కూలర్లు ఏర్పాటు చేయడం అన్నీ కలగలిపి ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగింది.

మచ్చుకకు మణుగూరు ఆసుపత్రిలో ఫిబ్రవరి నెలలో



కేవలం 8 డెలివరీలు కాగా, ఏప్రిల్ నెలలో 58 డెలివరీలు అవడం విశేషం. జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి నెలలో 300 ఉన్న ప్రసవాల సంఖ్య ఏప్రిల్ నెలలో 400 కు చేరింది. భవిష్యత్తులో కూడా పెరిగే అవకాశం ఉంది. విశేషమేమిటంటే ప్రభుత్వ ఆసుపత్రులలో కోత లేకుండా సుఖప్రసవాల సంఖ్య అధికంగా ఉంది. ప్రైవేటు ఆసుపత్రులతో పోలిస్తే సిజేరియన్ సెక్షన్ సంఖ్య ప్రభుత్వ ఆసుపత్రులలో చాలా తక్కువగా ఉంది. సాధారణంగా ప్రైవేటు ఆసుపత్రులలో ఒక కాన్పుకు సుమారు 30 నుండి 40 వేలు ఖర్చు అవుతుంది. ప్రభుత్వ ఆసుపత్రుల లో అంకితభావంతో పని చేస్తున్న వైద్య సిబ్బంది, వసతులు మరియు సౌకర్యాలు పెరగడంతో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ఆకర్షితులవుతున్నారు. తద్వారా పేద ప్రజలు తమ కాన్పుకి సంబంధించిన స్కానింగ్, రక్త పరీక్షలు, ఆపరేషన్, తదితర ఖర్చుల భారం తగ్గుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న మెరుగైన సేవల పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆసుపత్రి సిబ్బంది సైతం తాము పనిచేస్తున్న ఆసుపత్రులలో కాన్పు చేయించుకోవడానికి మొగ్గు చూపుతున్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ డి ఎస్ జగన్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 03,తెలంగాణ రాష్ట్రం సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డి ఎస్ జగన్ కుటుంబ సభ్యులతో కలిసి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు.

శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి దర్శనానికి వచ్చిన వారిని దేవస్థానం పర్యవేక్షకుడు సాయిబాబా మరియు అర్చక స్వాములు దేవస్థానం సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. ముందుగా బలపీఠం వద్ద పూజలు నిర్వహించి, గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లక్ష్మీ తాయారు అమ్మ వారిని, ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటిడిఏ అదనపు పౌర సంబంధాల అధికారి జి.వెంకటరమణ, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 3.
వలిగొండ మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహ చారి జెండా ఆవిష్కరించారు....

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శిలు మారోజు నరసింహాచారి, సుద్దాల సాయికుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో యువకులను సమీకరించి వీరోచితమైన పోరాటం చేసిన ఏకైక యువజన సంఘం ఏఐవైఎఫ్... భగత్ సింగ్ స్ఫూర్తిని నింపుకొని నేటికీ అనేకమైన ఉద్యమాలు చేస్తూ,విద్య, వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం, పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, సమగ్ర యువజన విధానం కోసం, ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్ట్ ను రూపొందించి, అమలు చేయాలని అన్నారు, నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని, దేశ వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని ఏ ఐ వై ఎఫ్ పోరాటాలు చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో భూష శివ, చంద్రమౌళి, పూదూరు నరేష్ బాలగోని మచ్చగిరి ఎంగేజ్ ప్రశాంత్ ఉయ్యాల మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు

# ధర్మాజీగూడెం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

- సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిది
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి
- బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి(శ్రీనివాస్) మే 3:**చౌటుప్పల్ మండలం ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన ఏనుగు ఇస్తారి రెడ్డికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫార్సుతో మంజూరైన 14500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం గ్రామ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజకొండ భార్గవ్, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాకోజీ సతీష్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు జువ్వి నరసింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐతరాజు సత్తయ్య, ఊదరి లింగయ్య ,ఊదరి పోశయ్య, చెన్నోజు విజయాచారి, జంగం శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ముదిగొండ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన లు చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు.



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే – 3:**శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు ముదిగొండ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన లు చేశారు.

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బాణాపురం గ్రామం ఎస్సీ కాలనీ నుంచి మంగాపురం తండా గ్రామం వరకు 8 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు, నాచెపల్లి గ్రామం నుంచి బాణాపురం తండా వరకు ఆరు కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న ఆర్ అండ్ బి బిటి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు.

ముదిగొండ మండల కేంద్రంలో రూ. 22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి, మండలంలోని 27 గ్రామాల్లో రూ. 4 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న 84 అంతర్గత రోడ్ల పనులకు, రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న పాల శీతలీకరణ కేంద్ర ప్రహారీగోడ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించి, నాణ్యతతో రాజీ పడకుండా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఉపముఖ్యమంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, మండల ప్రత్యేక అధికారిణి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, పంచాయతీ రాజ్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ కెవికె. శ్రీనివాస రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చింతనిప్పు నరసింహారావుకు ఎంపీ ఆర్ఆర్ఆర్ పరామర్శ



**సికె న్యూస్ ప్రతినిధి ,ఖమ్మం :** పెనుబల్లి మండలం గణేష్ పాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చింతనిప్పు నరసింహారావును ఖమ్మం పార్లమెంటు సభ్యులు రఘురాం రెడ్డి శనివారం పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎంపీ ఖమ్మంలోని నరసింహారావు ఇంటికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. శస్త్ర చికిత్స జరిగిన తీరు, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పూర్తి విశ్రాంతి తీసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి సత్యనారాయణ, చింతనిప్పు కృష్ణ చైతన్య, కొప్పుల చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం....

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- అదనంగా మరో 47 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు
- దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా105 యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణానికి 21 వేల కోట్ల రూపాయలు
- బోనకల్ మండలం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణానికి భూమి పూజ చేసిన డిప్యూటీ సి.ఎం.



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/బోనకల్, మే – 3:**అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మల్లు అన్నారు.

శనివారం ఉప ముఖ్యమంత్రి, బోనకల్ మండలం లక్ష్మీపురంలో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాల తర్వాత ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ప్రజలకు మెరుగైన విద్యా, వైద్యం అందించడమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు.

ప్రజా ప్రభుత్వం బ్రాండ్ గా ఉన్నటువంటి యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేసుకుని, వీటి ద్వారా లక్షలాది విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా బోధన అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నా మని, ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే%శీ%దుకు ఈ స్కూల్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామని అన్నారు.

యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల గురించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే హాస్యాస్పదం చేశారని, ప్రకటనలకే పరిమితం కాకుండా సంకల్ప బలంతో ముందుకు తీసుకుని వెళ్లాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుగా 58 సమీకృత గురుకులాలను మంజూరు చేసిందని అన్నారు.

ప్రజల నుంచి పెద్ద ఎత్తున యంగ్ ఇండియా సమీకృత గురుకులాలకు డిమాండ్ పెరిగిందని, ఆర్థికంగా భారం ఉన్నప్పటికీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అదనంగా మరో 47 యంగ్ ఇండియా సమీకృత గురుకులాల మంజూరుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. 105 పాఠశాలల నిర్మాణ పనులు అంతర్జాతీయ ప్రమాణాలతో చేపడుతున్నామని అన్నారు.

విద్యార్థులకు చదువుతో పాటు ఇండోర్, ఔట్ డోర్ క్రీడలు ఆడుకునేందుకు సౌకర్యవంతంగా ఉండేలా సమీకృత గురుకులాలు డిజైన్ చేశామని, కనీసం 25 ఎకరాలలో విస్తారంగా ఈ గురుకులాలు నిర్మిస్తున్నామని, వీటిలోనే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కోసం క్వార్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

యంగ్ ఇండియా సమీకృత పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్, అంతర్జాతీయ స్థాయిలో సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని, మంచి నైపుణ్యం, ప్రావీణ్యాలు గల ఉపాధ్యాయులను ఇక్కడ నియమిస్తామని, నీట్, ఐఐటీ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేలా శిక్షణ అందిస్తామని అన్నారు.

అద్భుతమైన మేధస్సుతో కూడిన మానవ వనరులను అందించడమే యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్స్ లక్ష్యమని అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా 105 స్కూల్ ల కొరకు దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ఈ పాఠశాలలను నిర్మించనున్నామని అన్నారు.

భవిష్యత్తులో దేశంలోని ప్రతి రాష్ట్రం మన రాష్ట్రానికి వచ్చి ఇక్కడి విద్యను మోడల్ స్టడీ చేసే విధంగా ఈ పాఠశాలల నిర్మాణం జరుగుతుందని అన్నారు. ప్రతి రూపాయి పోగు చేసి ప్రజల భవిష్యత్తు మెరుగు పరచడం కోసమే ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, విద్యాశాఖ ఇఇ విన్సెంట్ రావు, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, బోనకల్ తహసీల్దార్ పున్న%శీ%చందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని ప్రాంతాల అభివృద్ధినే లక్ష్యం



- రాష్ట్ర మంత్రి తుమ్మల, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**సి కె న్యూస్ ప్రతినిధి** ఖమ్మం: అన్ని ప్రాంతాల అభివృద్ధినే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తో%శీ%దని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని 7వ డివిజన్ లో వరద కాలువ నిర్మాణానికి, 49వ డివిజన్ లో రూ. 50 లక్షలతో డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా సభల్లో.. మంత్రి తుమ్మల, ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికా ప్రకారం.. విశాలమైన రోడ్లు, మెరుగైన డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. తమ ప్రాంతాల్లోని ప్రజలంతా.. ఇలాంటి అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆయా కార్యక్రమాల్లో.. మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, మాజీ మేయర్ డాక్టర్ పాపాలాల్, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, దొంగల సత్యనారాయణ, జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి, కమర్తపు మురళి, కొప్పుల చంద్రశేఖర్, దీపక్ చౌదరి, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం వినతి పత్రం అందజేత



**సికె న్యూస్ ప్రతినిధి ,ఖమ్మం:** తమ కులవృత్తిని కాపాడుకునేందుకు ప్రభుత్వ పరంగా సహకారం అందించాలని కోరుతూ.. నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక బాధ్యులు శనివారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయానికి వచ్చి.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు. కార్పొరేట్ శక్తుల వారు.. తమ ఉపాధిని దెబ్బతీసేలా సెలూన్ షాపులను ఏర్పాటు చేసుకుంటున్నారని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ దృష్టికి తీసుకెళ్తానని.. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.


## అరకు పార్లమెంటు పరిశీలకులుగా నియమితులైన బొడ్డేడ. ఘనంగా సన్మానించిన వైసిపి సర్పంచులు, నాయకులు.

**సికె న్యూస్ ప్రతినిధి** అనకాపల్లి జిల్లా,యలమంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం మునగపాక బొడ్డేడ ప్రసాద్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరుకు పార్లమెంట్ పరిశీలకులుగా నియమితులైన సందర్భంగా మునగపాకబొడ్డేడ ప్రసాద్ కార్యాలయంలో శనివారం మునగపాక మండలం సర్పంచులు, సంఘ అధ్యక్షులు, కాండ్రేగుల నూకరాజు సమక్షంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలుబొడ్డేడ ప్రసాద్ కి సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సన్మాన సభలో ప్రసాద్ ని దుస్సాలువతో సత్కరించి గజమాలతో సన్మానించారు.

ఈ సన్మాన సభ అనంతరం అనకాపల్లి జిల్లా విస్తృత స్థాయి కార్యక్రమ సమావేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ సారధ్యములో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ సోమవారం జరిగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండలం ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, బొడ్డేడ అభిమానులు పాల్గొన్నారు.

## అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు..

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే – 3:**నగర అభివృద్ధి లో రాజీపడేది లేదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నగరంలోని 49 వ డివిజన్ మామిల్లగూడెం లో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసిరోడ్లు, స్మార్ట్ డ్రైన్ లు, 7వ డివిజన్ టేకులపల్లిలో రూ. 40.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్మార్ట్ డ్రైన్, కల్వర్ట్ నిర్మాణ పనులకు మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాలు పాత పద్ధతిలో కాకుండా భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని అన్నారు.

నిర్మాణం చేసేప్పుడు కార్పొరేటర్లు, డివిజన్ పెద్దలు వాటి నిర్మాణంలో నాణ్యత లేకపోతే కమీషనర్ కు సమాచారం ఇవ్వాలని మంత్రి తెలిపారు.

నిర్మాణం సరిగ్గా జరగకపోతే నీరు నిలవడం జరిగి ఈగలు, దోమలు వ్యాపించి రోగాలు దరి చేరతాయని అన్నారు. ఖాళీ స్థలాల యజమానులు శుభ్రం చేయించుకోవాలని లేనిచో నగర పాలక సంస్థ నుంచి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధి లో ఎక్కడ రాజీ పడకుండా ఖమ్మం నగరం ఆనందమైన నగరంగా తీర్చిదిద్దాలని అన్నారు. రోడ్లపై గుడులు, మసీదులు, చర్చ్ లు నిర్మిస్తే వాటి పై మొదటిలోనే చర్యలు తీసుకోవాలన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తరణ పనులు చేయాలని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి కి కేరాఫ్ అడ్రస్ గా కూటమి ప్రభుత్వం

● మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్





సికె న్యూస్ ప్రతినిధి::గత వైసీపీ పాలనలో ఎన్నో లేనిపోని ఆరోపణలు , అసత్య హామీలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.... కానీ కుక్క తోక వంకర లాగా తన అసలు రూపాన్ని మాత్రం మార్చుకోలేకపోయిందని దానికి ఉదాహరణగా చోడవరం నియోజకవర్గ పరిధిలోని రోలుగుంట మండలంలో పలు గ్రానైట్ క్వారీల వద్ద టీడీపీకి చెందిన ఐ టి డి పి లో యాక్టివ్ గా ఉన్న వ్యక్తులే ఒక్కొక్క లారీ వద్ద 200 , 300 చొప్పున బహిరంగంగానే వసూలు చేస్తున్నారని.

అవినీతి చేయడానికి ఏ ఏ మార్గాలు ఉన్నాయో అన్ని మార్గాల ద్వారా ఈ కూటం ప్రభుత్వంలోని వ్యక్తులు భారీ స్థాయిలో దోచుకుంటూ అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా ఈ ప్రభుత్వం మారిందని ఆరోపించారు.

ప్రధానంగా చోడవరం మాడుగుల నియోజకవర్గాల రైతులు షుగర్ ఫ్యాక్టరీ పైనే ఆధారపడి ఉంటారని అట్లాంటి షుగర్ ఫ్యాక్టరీని నామరూపాలు లేకుండా తయారు చేయాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఉన్నట్టు కనపడుతుందని గోవాడ షుగర్ ఫ్యాక్టరీ చరిత్రలో లేని విధంగా ఈ సంవత్సరం అతి తక్కువ క్రషింగ్ చేశారని కనీసం చెరుకు రైతులకు పేమెంట్లు చెల్లించలేని పరిస్థితికి షుగర్ ఫ్యాక్టరీని తీసుకొచ్చారని , రైతుల ఆగ్రహానికి త్వరలోనే ఈ కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.

కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తికావస్తున్న ప్రధానంగా చోడవరం నియోజకవర్గంలో ప్రధాన రహదారి కి మోక్షం కలగలేదని మరింత అధ్వాన్నంగా తయారయిందని తెలిపారు గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రధాని అద్భుతమైన సింగపూర్లా చేస్తామని పెద్ద స్థాయిలో హామీలు ఇచ్చిన నాయకులంతా ఇప్పుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రిని గాని ఉపముఖ్యమంత్రిని గాని లేదా ప్రస్తుత మన జిల్లాలోని మంత్రులను గాని చోడవరం ప్రధాన రహదారిపై చోడవరం నుండి నర్సీపట్నం ఒక్కసారి ప్రయాణం చేసి చూపించాలని చాలెంజ్ చేశారు.

ఐదో తారీఖున అనకాపల్లి జిల్లా కేంద్రంలో వైసిపి జిల్లా సమావేశం నిర్వహిస్తామని ఈ సమావేశంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్ని విధాలుగా అవినీతి చేస్తుందో బహిరంగంగా తెలియజేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి. కాసులమ్మ, వైస్ ఎంపీపీ శరగడం. లక్ష్మీ నాగేష్, పుల్లేటి. వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు


## డీసీఎంఎస్ చైర్మన్ గా నియమితులైన కోట్ని.బాలాజీ కి సత్కారం..

అనకాపల్లి జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు శ్రీరామ్ మూర్తి.



సికె న్యూస్ ప్రతినిధి:తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ ని నూతనంగా విశాఖ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు సిరిగిరిశెట్టి శ్రీరామమూర్తి, పృధ్వీ, ప్రదీప్, టీడీపీ బుచ్చయ్యపేట మండలం యాదవ సంఘం అధ్యక్షుడు సింగంపల్లి రమేష్ మర్యాదపూర్వకంగా కోట్ని బాలాజీ ని కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేసి సాలువతో సత్కరించి చిత్రపటాన్ని బహుకరించారు. 2013లో తెలుగు నాడు విద్యార్థి సంఘం (టీఎన్ఎస్ఎఫ్) కోట్ని బాలాజీ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షునిగా వ్యవహరించారు. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేశారు. పార్టీకి బాలాజీ అందించిన సేవలకుగాను ప్రభుత్వం డీసీఎంఎస్ చైర్మన్ గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ద

## గూడుపమ్మ ను దర్శించుకున్న బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్రి ఆంజనేయులు




సికె న్యూస్ ప్రతినిధి:మండలం లోని రేబాక గూడుపమ్మ తల్లి క్షేత్రాన్ని శనివారం ఎలమంచిలి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అడ్వకేట్ కర్రి ఆంజనేయులు అమ్మవారిని దర్శించుకున్నారు. నవ దుర్గ సహిత అష్టాదశ శక్తి పీఠాల దేవతామూర్తులతో కూడిన గూడుపమ్మ తల్లికి ఆయన పసుపు కుంకుమలు సమర్పించారు. ఆయన గోత్ర నామాలతో పూజలు చేశారు. ప్రకృతి వనాల మధ్య అద్భుతమైన ఆలయాన్ని నిర్మించడం చాలా గొప్ప విషయమని అన్నారు. భవిష్యత్ లో ఈ ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు ఆధ్వర్యంలో,అమ్మవారి శేష వస్త్రంతో ఆయన్ని సత్కరించారు.

# కులగణన చేస్తామని కేంద్రం ప్రకటించడం తెలంగాణ ప్రజలు, ప్రజా ప్రభుత్వ విజయం

- తెలంగాణ ప్రజా ప్రభుత్వం, అఖిలభారత కాంగ్రెస్ చేసిన ఒత్తిడి ఫలితంగానే కేంద్రం తలొంచి దిగొచ్చి కులగణన చేస్తానని ప్రకటించింది
- శాస్త్రీయంగా కులగణన చేసి దేశానికి రోల్ మోడల్ గా నిలిచిన తెలంగాణ ప్రజా ప్రభుత్వం
- దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలోనే జరిగిన కులగణన
- రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే విధానపరమైన నిర్ణయాల్లో కులగణన సర్వే అంశాలను పరిగణలోకి తీసుకుంటాం
- కులగణన సర్వే ద్వారా వచ్చే ఫలితాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి, ప్రభుత్వానికి బీసీలు అండగా ఉండాలి




సికె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలిపిన బీసీ ఉద్యోగుల సంఘం, బీసీ కుల సంఘాల నాయకులు.

దేశంలో కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం తెలంగాణ ప్రజా ప్రభుత్వం, ప్రజల విజయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

దేశంలో కులగణన చేస్తామని కేంద్రం ప్రకటించడానికి మార్గదర్శిగా నిలిచిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ శనివారం ఖమ్మం ప్రజాభవన్ క్యాంపు కార్యాలయంలో బీసీ ఉద్యోగుల సంఘం, బీసీ కుల నాయకులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు భారీ గజమాలతో సన్మానం చేసి అభినందనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా కులగణన సర్వే చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపించి ఒత్తిడి చేయడంతో పాటు గుజరాత్ లో జరిగిన సిడబ్ల్యుసి సమావేశంలో తెలంగాణలో జరిగినట్టుగానే దేశం మొత్తం కులగణన సర్వే చేయాలని తీర్మానం చేసి పార్లమెంట్లో గొంతు ఎత్తిన ఫలితంగా కేంద్రం తలదించి వచ్చి కులగణన చేస్తామని ప్రకటించడం తెలంగాణ ప్రభుత్వం, ప్రజల విజయమని అభివర్ణించారు. 1930 తర్వాత దేశంలో కులగణన జరగలేదని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం మాత్రమే ఎలాంటి ఆక్షేపణ లేకుండా విజయవంతంగా కులగణన సర్వే నిర్వహించి దేశానికి రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. రాష్ట్రంలో కులగణన సర్వే నిర్వహించడం క్లిష్టమైన సమస్య అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా నేను (భట్టి విక్రమార్క), యావత్తు మంత్రి మండలి ఎంత ఇబ్బంది ఉన్నప్పటికీ కులగణన సర్వే నిర్వహించాలని నిర్ణయం తీసుకొని 50 నుంచి 55 రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. కుల గణన సర్వేలో కులాల గురించి మాత్రమే కాకుండా ప్రజలకు సంబంధించిన ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ అవకాశాలు, సహజ వనరులు అన్ని వర్గాలకు ఎంత వరకు పంచబడ్డాయి?, వారి జీవన ప్రమాణ పరిస్థితులు ఎట్లా ఉన్నాయన్న అంశాలను సేకరించమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమం-అభివృద్ధికి సంబంధించి విధానపరమైన నిర్ణయాల్లో కుల గణన సర్వేలో వచ్చిన అంశాలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. నేను మంత్రిత్వ బాధ్యతలు నిర్వహిస్తున్న ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పగడ్బందీగా కులగణన సర్వే జరిగిందని అన్నారు. 150 ఇండ్లను ఒక బ్లాక్ గా ఏర్పాటు చేసి, ఎన్యుమరేటర్ ను నియామకం చేసి రాష్ట్రవ్యాప్తంగా కులగణన సర్వే చేపట్టామని వివరించారు. పది బ్లాకులకు ఒక సూపర్వైజర్, మండల జిల్లా స్థాయిలో కోఆర్డినేటర్లు, జిల్లా కలెక్టర్, రాష్ట్ర స్థాయిలో మేము నిత్యం పర్యవేక్షణ చేసి పగడ్బందీగా సర్వే నిర్వహించి ఎలాంటి ఆక్షేపణ లేకుండా అసెంబ్లీలో బిల్లు పెట్టామని వివరించారు. రాష్ట్రంలో బీసీలు 56% ఉన్నారని లెక్కలు తేల్చడంతోపాటు 42 శాతం బీసీలకు స్థానిక సంస్థల్లోను, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీలో బిల్ పాస్ చేయించి కేంద్రానికి పంపించడమే కాకుండా తెలంగాణలో జరిగినట్టుగానే దేశవ్యాప్తంగా కులగణన సర్వే చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి ప్రధానమంత్రి కి లేఖ రాసి కేంద్రంపై ఒత్తిడి చేశామన్నారు. అదే విధంగా అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో గుజరాత్ లో జరిగిన సీడబ్ల్యుసి సమావేశంలో కూడా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన విధంగానే దేశవ్యాప్తంగా కుల గణన సర్వే చేయాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపించారన్నారు. అలాగే పార్లమెంట్లో లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కులగణన పై గొంతెత్తి మాట్లాడారని చెప్పారు. సమిష్టి పోరాట ఫలితంగా కేంద్రం తలంచి దిగివచ్చి దేశవ్యాప్తంగా కులగణన సర్వే చేస్తామని ప్రకటించిందని అన్నారు. కులగణన సర్వే ద్వారా వచ్చే ఫలితాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రజా ప్రభుత్వానికి బీసీలు అండగా ఉండాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలు చేయడం రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్ మంత్రిమండలి చిత్తశుద్ధితో పని చేస్తున్నదని వెల్లడించారు.

ఎస్జీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు, బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణను విజయవంతంగా నిర్వహించుటలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అఖుంటిత దీక్ష పట్టుదలతో శాస్త్రీయ బద్దంగా నిర్వహించి దేశానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. శతాబ్దాల బీసీల అణిచివేతకు కులగణన సర్వే ద్వారా పరిష్కారం చూపారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం నాయకులు, గౌడ, యాదవ, నాయీబ్రాహ్మణ, రజక, పద్మశాలి, విశ్వకర్మ, శాలివాహన, కాపు కులాల నాయకులు గందు యాదగిరి ,మన్సూర్ ,పోతగాని వెంకన్న బెజ్జంకి ప్రభాకర చారి ,ఎర్రమల శ్రీనివాస్ ,చంద్రశేఖర్ గౌడ్ ,బచ్చల పద్మ చారి ,సున్నం రమేష్, పాపారావు యాదవ్ ,నవీన శ్రీనివాస్ ,వెంకన్న యాదవ్ ,రవీంద్ర ప్రసాద్, వెంకట రామకృష్ణ, జైపాల్ ,యర్రా రమేష్ పాల్గొన్నారు.

## బుచ్చియ్యపేట మండలంలో జిల్లా కలెక్టరు పర్యటన

# అభివృద్ధిపనులు పరిశీలన, నీటితొట్టె ప్రారంబోత్సవం






సికె న్యూస్ ప్రతినిధి: ఉపాధి హామీ శ్రామికులకు కనీస వేతనం కల్పించే విధంగా పని కల్పించాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరు బుచ్చెయ్యపేట మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.

పర్యటనలో ముందుగా ఎల్ బి పి అగ్రహారం గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. శ్రామికులతో మాట్లాడుతూ వారికి కల్పిస్తున్న సౌకర్యాలు, అందుతున్న వేతనాలు గూర్చి అడిగితెలుసుకున్నారు. కనీస వేతనం 307 రూపాయలు వచ్చే విధంగా పనులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు నాటిన మొక్కను జాగ్రత్తగా సంరక్షించాలని తెలిపారు. నీటికుంట పనులను పరిశీలించి వాటి వివరాలను, నీరు వచ్చే, పోయే మార్గాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం లోపుడి పంచాయతీ బంగారు మెట్ట గ్రామంలో పశువుల నీటి తొట్టిని జిల్లా కలెక్టర్ ప్రాంరభించారు.

క్షేత్ర స్థాయి పర్యటన అనంతరం బుచ్చియ్యపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని తెలిపారు. శాఖల మధ్య సమన్వయం ఉండాలని, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, పనులను సకాలంలో పూర్తిచేయాలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో డుమా పిడి పూర్ణిమాదేవి, మండల ప్రత్యేక అధికారి గోపాలరాజా, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో రాజకుమారి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ రామస్వామి, ఎంపీడీవో విజయలక్ష్మి, గ్రామ సర్పంచ్, ప్రజలు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.